క్లుప్తంగా

ఆలయంలో అభివృద్ధి పనులకు భూమిపూజ



పనులను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు

రాయదుర్గం: పట్టణంలోని కోటలో ఉన్న ప్రసన్న వేంకటరమణుడి ఆలయంలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భక్తుల మనోభావాల దృష్ట్యా టీటీడీ ద్వారా రూ.2.65 కోట్లు, సర్వశ్రేయో నుంచి రూ.1.20 కోట్లు, భక్తుల విరాళాలు రూ.30 లక్షలు కలిపి రూ.4.15 కోట్ల నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారు. ప్రహరీ, పుష్కరిణి నిర్మాణాలకు బుధవారం రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు గౌని పాలాక్షిరెడ్డి, ఈఓ నరసింహారెడ్డి భూమిపూజ చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు ప్రభుత్వ విప్ దంపతులు కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి భూమిపూజ చేపట్టారు. నిధులు కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి జితేంద్ర, జెడ్పీటీసీ మల్లికార్జున, పార్టీ నాయకులు తాళ్లకెర వీరభద్రారెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, కౌన్సిలర్ పొరాళ్ల గోవిందరాజులు, ఆలయం కమిటీ సభ్యుడు సత్యనారాయణశెట్టి, సర్పంచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



9వ వార్డులో పథకాలను వివరిస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

రాయదుర్గంటౌన్: సంక్షేమ పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు, యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం పట్టణంలోని 9వ వార్డులో పర్యటించారు. గత టీడీపీ హయాంలో ఏం మేలు జరిగింది, ప్రస్తుత జగన్న పాలనలో ఎలాంటి మేలు జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. ఎన్నికల ముందు టీడీపీ చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, తట్టే మంజునాథ, దేవరాజు, షబ్బీర్, వన్నూరుస్వామి, ఫక్రుద్దీన్, కో–ఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, నిజాముద్దీన్, గోరంట్ల సత్యనారాయణ, కృష్ణమూర్తి, పైతోట రఘు, బషీర్ అహ్మద్, అజయ్, గంగాధర్, కొలిమి ఆనంద్, చమ్మా అన్వర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



భక్తమార్కండేయ స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక రంగావీధిలోని భక్తమార్కండేయ స్వామి ఆలయంలో స్వామి జయంతి వేడుకలు, భద్రావతి భావనారుషీంద్రుల కల్యాణం బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం స్వామి మూలవిరాట్‌కు గణపతి పూజ, గోపూజ, స్వస్తిపుణ్యహవచనం, రక్షాబంధనం, నవగ్రహారాధన రుద్రాభిషేకం చేపట్టారు. అభిజిత్ లగ్నంలో భద్రావతి అమ్మవారికి భవనారుషీంద్ర స్వామికి కల్యాణం జరిపించారు. అనంతరం అలంకరించిన వాహనంలో ఉత్సవమూర్తులను కొలువుదీర్చి, పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.

ఘనంగా కనకదాస విగ్రహ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న కురుబ కులస్తులు

కుందుర్పి: మండల కేంద్రంలో బుధవారం కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. కుందుర్పికి చెందిన కురుబలు రూ.5 లక్షల విరాళాలతో నూతనంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉదయం 10 గంటలకు కలశస్థాపన, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టకు వందలాది మంది కురుబలు బోనాలతో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

17న మండల సర్వసభ్య సమావేశం

గుమ్మఘట్ట: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 17వ తేదీన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గౌరిదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆసరాతో పేదల జీవితాల్లో వెలుగులు

- అక్కచెల్లెమ్మలకు సీఎం జగన్ అండ
- టీడీపీ, జనసేన కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎంపీ తలారి రంగయ్య



కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా సంఘాల సభ్యులు



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

కంబదూరు: వైఎస్సార్ ఆసరాతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయి. అక్కచెల్లెమ్మలకు సీఎం జగన్ అండగా ఉంటున్నారని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా సంబరాలు జరిగాయి. 990 సంఘాలకు సంబంధించిన రూ.5.69 కోట్ల వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును డ్వాక్రా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నవరత్నాల్లోని పథకాలను అమలు చేస్తూ అన్ని రాష్ట్రాలకు ఏపీ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ అందరికీ ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేశారు. గత టీడీపీ హయంలో పింఛన్ కావాలంటే ఒకరు చావాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే నేరుగా వలంటీర్ ఇంటికి వెళ్లి పింఛన్ అందిస్తున్నారన్నారు. టీడీపీ ఇస్తున్న పింఛను కేవలం రూ.75 లు అయితే ఇందుకు సుమారు 40 రెట్లు పింఛను అందిస్తున్నారని వెల్లడించారు. గతంలో మహిళా సంఘాల రుణాలు మాఫీ చేస్తామని గొప్పలు చెప్పిన చంద్రబాబు అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట తప్పాడన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ అక్కచెల్లెమ్మలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా నాలుగు విడతల్లో సంఘాల అప్పులను రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

టీడీపీకి బుద్ధి చెప్పండి..

ఎన్నికలు సమీస్తుండటంతో టీడీపీ, జనసేన పార్టీలు ఇంకొన్ని పార్టీలు గుమిగూడి వస్తున్నాయి. వీరు చెప్పే కల్లిబొల్లి మాటలను నమ్మొద్దని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ఎన్నికల సమయంలో ఓటును డబ్బు రూపంలో కొనుగోలు చేసి ఐదేళ్ల అందుబాటులో ఉండకుండా వెళ్లే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తాను ఎల్లప్పుడూ ప్రజల మనిషనని, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు, ఎంపీడీఓ సుధాకర్ రాజు, ఏసీ రాధారాణి, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, నాయకులు గోళ్ల సూరి, చందనా శివాజీ, దొణస్వామి, అమర్, లింగమూర్తి, విల్సన్, క్రాంతి, పరంధామ రెడ్డి, జయం ఫణి, రేవన్న, సర్పంచులు మంగమ్మ, చంద్రశేఖర్, చెన్నయ్య, ఎంపీటీసీలు కుమార్, మల్లేష్, బయ్యన్న, నాగరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

ఇల్లు బాగుందమ్మా..!



కొలిమి లేవుట్ జగనన్న కాలనీలో గృహాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: పట్టణంలోని జగనన్న కొలిమి లేఅవుట్ కాలనీలో నూతనంగా నిర్మించుకున్న ఇంటిని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు శ్వేతనాగు, నరసింహమూర్తి దంపతులు మాజీ ఎమ్మెల్యే విశ్వను సత్కరించారు. ఇల్లు బాగుందంటూ కితాబిచ్చారు. జగనన్న కాలనీలో లబ్ధిదారులందరూ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని సూచించారు.

రథసప్తమి వేడుకలకు ఆహ్వానం..

ఉరవకొండ: బూదగవి సూర్యదేవాలయంలో ఈనెల 15 నుంచి 16 వరకూ జరగనున్న రథసప్తమి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డిని గ్రామ నాయకుడు ధనంజయ, ఎంపీపీ నరసింహులు ఆహ్వానించారు. అనంతరంపురంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో ఆహ్వానపత్రిక అందజేశారు. రామాంజనేయులు, ఎర్రిస్వామి, ధనంజయ, లింగన్న, అబ్బిరప్ప పాల్గొన్నారు.

జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్‌కు నివాళి



రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

వజ్రకరూరు: మండలంలోని కమలపాడు గ్రామంలో బుధవారం జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి వైకుంఠ సమారాధన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకుడు వై.మధుసూదన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా టి.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

కంబదూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేద్దామని ఎంపీ, వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని నూతిమడుగు, తిప్పేపల్లి గ్రామాల్లో పర్యటించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేద్దామన్నారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద,సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, వైస్ ఎంపీపీ భీమేష్, నాయకులు గోళ్ల సూరి, తిమ్మరాయుడు, చందన శివాజీ, ముకుందా, ఉప సర్పంచ్ నాగేంద్ర, ఎంపీటీసీ సరస్వతమ్మ, రాము, నాగరాజు, రమేష్, పెద్ద ఎర్రిస్వామి, గంగాధర్, సర్పంచులు చెన్నయ్య, శివ, నాగరాజు, లింగమూర్తి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు

కంబదూరు: మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ తలారి రంగయ్య నిధులు కేటాయించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో నిధుల ఉత్తర్వుల ప్రొసీడింగ్స్ అందజేశారు. మండల సమాఖ్యకు రూ.6 లక్షలు, గ్రంథాలయ అభివృద్ధికి రూ.6 లక్షలు, మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.12 లక్షలు, ములకనూరు తిమ్మప్ప ఆలయ అభివృద్ధికి రూ.12 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆయా కమిటీలకు అందజేశారు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

వేంకటేశ్వర స్వామికి పూజలు..

కుందుర్పి: కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య బుధవారం లక్ష్మీవేంకటేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీని పూలమాలలు దుశ్శాలువాలతో సత్కరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, వైస్ ఎంపీపీలు భీమిరెడ్డి, శ్రీలక్ష్మి, దొడగట్ట సూరి, దొణస్వామి, సర్పంచ్ మారుతేశ్వరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, నాయకులు భీమప్ప, అతావుల్లా, వార్డు సభ్యుడు మంజు, కురబ సంఘం నాయకులు గోపాల్, రామూర్తి, పూజారి భీమప్ప పాల్గొన్నారు.

నేడు కంబదూరు మండలంలో ఎంపీ పర్యటన

కంబదూరు: మండలంలో గురువారం ఎంపీ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 గంటలకు కురాకులపల్లి, అయ్యంపల్లి, 10 గంటలకు చెన్నంపల్లి, అచ్చంపల్లి గ్రామాల్లో పర్యటించి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ లైన్‌మెన్ మృతి

బొమ్మనహాళ్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన లైన్‌మెన్ విజయ్‌కుమార్ (45) చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాలు.. రాయదుర్గం మండలం నాగిరెడ్డిపల్లికి విద్యుత్ లైన్‌మెన్‌గా విజయ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. బొమ్మనహాళ్‌లో నివాసం ఉంటూ విధులకు హాజరయ్యేవారు. ఈనెల 3వ తేదీన విధులు నిర్వహించి సాయంత్రం బొమ్మనహాళ్‌కు వస్తుండగా ఉద్దేహాళ్ వద్ద ద్విచక్ర వాహనం నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్‌లో చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో విజయవాడకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు.

ఇళ్ల నిర్మాణ పనులు ఆపండి

కణేకల్లు: తుంబిగనూరు గ్రామంలో రస్తాలో ఇంటిని నిర్మిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై బుధవారం తహసీల్దార్ ఇందిరారాణి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గూడెన్న పరిశీలించారు. నిర్మాణం చేపట్టిన స్థలం పూర్తిగా రస్తా అని.. ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని ఇల్లు నిర్మిస్తున్న దుగ్గప్పను ఆదేశించారు. ఆదేశాలు భేఖాతరు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్వేయర్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి జాఫర్‌వలీ, వీఆర్వో పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

రాయదుర్గం(డి హీరేహాళ్): డి హీరేహాళ్ మండలంలోని కాదలూరులో బుధవారం వాల్మీకి విగ్రహాన్ని

సంక్షిప్త సమాచారం

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, స్థానిక సర్పంచ్ హనుమంతరెడ్డి, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రామాయణం లాంటి గొప్ప గ్రంథాన్ని సమాజానికి అందించిన దార్శనికుడు వాల్మీకి అని కొనియాడారు.

కారు ఢీ: వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని అక్కమాంబ ఆలయ సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద బుధవారం కారు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. వివరాలు.. పట్టణానికి చెందిన నర్సరీ నిర్వాహకుడు బ్రహ్మాచారి పని ముగించుకుని తన ద్విచక్ర వాహనంలో కళ్యాణదుర్గం వైపు బయలుదేరాడు. అదే సమయంలో కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. గాయపడిన బ్రహ్మాచారిని చికిత్స నిమిత్తం సీహెచ్‌సీకి తరలించారు.

అభివృద్ధి పనుల కరపత్రాల విడుదల

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని బొమ్మగానిపల్లిలో బుధవారం వైఎస్సార్‌సీపీ యువత ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల కరపత్రాలు విడుదల చేశారు. సమన్వయకర్త తలారి రంగయ్య ఇప్పటి వరకూ అనంతపురం ఎంపీగా ఉంటూ చేపట్టిన అభివృద్ధి పనులు, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేయబోయే అభివృద్ధి పనులను వైఎస్సార్‌సీపీ యువత నాయకుడు జానీ వివరించారు. కన్నేపల్లి–బ్రహ్మసముద్రం, బ్రహ్మసముద్రం–యాటకల్లు గ్రామాల రోడ్ల నిర్మాణానికి రూ.13 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించకోవాలని కోరారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి





మాట్లాడుతున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, చిత్రంలో కాపు, తదితరులు, ఆసరా సంబరాల్లో పాల్గొన్న మహిళలు

గుమ్మఘట్ట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వైస్సార్ ఆసరా మెగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. సీఎం జగన్ మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలను లక్షాధికారులుగా చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి మన పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సీఎం జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షల వరకూ పెంచారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఆదరించాలని కోరారు. ప్రభుత్వం అందించిన సొమ్ముతో ఆర్థికంగా ఎదగాలని కోరారు.

చంద్రబాబుపై ధ్వజం..

చంద్రబాబు అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్రం తీవ్ర దుర్భిక్షం, కరువు కాటకాలతో అల్లాడిపోయిందన్నారు. అలాంటి వ్యక్తిని వచ్చే ఎన్నికల్లో శాశ్వతంగా ఇంటికి సాగనంపాలని మహిళలకు పిలుపునిచ్చారు. వెన్నుపోట్లు పొడిచే టీడీపీ నాయకులు పిట్ట కథలు అల్లి మాయ చేసేందుకు మీ ముందుకు వస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని కోరారు. టీడీపీని నమ్మితే సంక్షేమ పథకాలు అందవని గుర్తు చేశారు. పదవుల కోసం ఎంతకైనా దిగజారే వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. అనంతరం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు చరిత్రలో నిలిచిపోయేలా పనులు చేసి ప్రజల మదిలో నిలిచిపోవాలని తెలిపారు. 688 సంఘాలకు రూ.3.02 కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ హొన్నే మల్లికార్జున ఎంపీపీ భవాని, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ గౌరిదేవి, వైకేసి ఏసీ గంగాధర, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి,కాంట్రాక్టర్ ఆర్టీ కాంతారెడ్డి, నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, వీరభద్రారెడ్డి, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప పాల్గొన్నారు.

నేడు మైనార్టీల పాదయాత్ర



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం నాయకులు

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయాలని, ఉరవకొండ ఎమ్మెల్యేగా వై.విశ్వేశ్వరరెడ్డి గెలుపొందాలని ఆకాంక్షిస్తూ గురువారం పార్టీ మైనార్టీ నేతలు పాదయాత్ర చేపట్టనున్నారు. ఉరవకొండ హజరత్ బీబీ జైనబ్బీ దర్గా నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం హొన్నూర్‌లోని శర్మాస్‌వలి దర్గా వరకూ పాదయాత్ర సాగుతుందని మైనార్టీ విభాగం పట్టణ కన్వీనర్ పామిడి జాకీర్ విలేకరులకు తెలిపారు. పాదయాత్రను పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ వడ్ల షేక్షావలి, కో–ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, పట్టణ నాయకులు మెమిన్ జిలాన్, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, పార్టీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి వడ్ల సలీం పాల్గొన్నారు.

స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడండి

ఉరవకొండ: ఉరవకొండ మేజర్ పంచాయతీకి సంబంధించి పట్టణంలో రూ.వందల కోట్లు విలువ చేసే స్థలాలు ఉన్నాయి. వీటిని అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి. రూ.10 లక్షలు ఖర్చు చేస్తే స్థలాల వద్ద కంచెతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయవచ్చని వార్డు సభ్యుడు నిరంజన్‌గౌడ్ తదితరులు డిమాండ్ చేశారు. గురువారం ఉరవకొండ మేజర్ పంచాయతీ పాలకవర్గ సమావేశం సర్పంచ్ మీనుగ లలితమ్మ అధ్యక్షతన జరిగింది. ఈఓ గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ.. పంచాయతీ స్థలాల వద్ద కంచె ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. దీన్ని పర్యవేక్షించడానికి వార్డు సభ్యులతోనే ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పక్కా ప్రణాళికతో మండలాభివృద్ధి

కళ్యాణదుర్గం రూరల్: పక్కా ప్రణాళికతో పంచాయతీలను అభివృద్ధి చేద్దామని ఎంపీపీ మారుతమ్మ తెలియజేశారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులతో మండల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మారుతమ్మ మాట్లాడుతూ.. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. పలు పంచాయతీల్లో కరెంటు, తాగునీటి సమస్యలపై సర్పంచులు అధికారులకు తెలియజేశారు. తిమ్మసముద్రంలో సచివాలయం పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపిక కావడంతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాలమాన్, ఈఓఆర్డీ బాలజీ, వైస్ ఎంపీపీ హనుమంత్, మండల జేసీఎస్ కన్వీనర్ అంజనేయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అమిలినేనికి ఆదిలోనే హంసపాదు

- ఇంటి నిర్మాణ భూమిపూజకు హాజరుకాని ఉన్నం, ఉమా వర్గీయులు

కళ్యాణదుర్గం: ప్చ్.. కళ్యాణదుర్గం టీడీపీ టికెట్ తమకే వస్తుందంటూ కళ్యాణదుర్గం వచ్చిన అమిలినేని కుటుంబానికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. వాస్తవానికి బుధవారం ఉదయం కళ్యాణదుర్గం మండల కేంద్రంలో అమిలినేని తమకంటూ సొంత కార్యాలయం ఉండాలనే ఉద్దేశంతో ఇంటి నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంత వరకు బాగానే ఉన్నా సదరు కార్యక్రమానికి టీడీపీ సీనియర్లు డుమ్మా కొట్టారు. కార్యక్రమం ఉంటుందని తప్పక హాజరుకావాలని అమిలినేని కార్యాలయం నుంచి ఉన్నం, ఉమా వర్గీయులకు ఫోన్లు చేసినా ఆయా వర్గాలు మాత్రం రాం.. రాం.. అంటూ మిన్నకుండిపోయారు. దీంతో చేసేదేమీలేక అమిలినేని కుటుంబ సభ్యులు కలిసి వచ్చిన కొందరు నాయకులతోనే భూమిపూజ కార్యక్రమం మమ అనిపించారు.

సమాలోచనలో అమిలినేని

అధిష్టానం నుంచి అభ్యర్థిగా పేరు ఖరారు చేసే వరకూ కళ్యాణదుర్గం రాకూడదని అమిలినేని సురేంద్రబాబు నిర్ణయించుకున్నట్లు ఆయన వర్గీయులే చెబుతున్నారు. అయితే కళ్యాణదుర్గంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వర్గీయులు ఎంత మంది వచ్చారు? సీనియర్లు ఎంత మంది ఉన్నారు? అదేవిధంగా పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు వర్గీయులు ఎంత మంది వచ్చారు? ఏయే మండలం నుంచి ఏ స్థాయి నాయకులు వచ్చారు? విషయాలపై అమిలినేని తనకు అనుకూలంగా వచ్చిన కొందరు నాయకులతో ఆరా తీసినట్లు సమాచారం. అయితే ఇదే పద్ధతే కొనసాగితే తన భవిష్యత్ ప్రణాళిక ఏంటనే సమాలోచనలో అమిలినేని పడ్డారట.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

రాయదుర్గం: రాయదుర్గం, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్డీఓ రాణిసుష్మిత తెలిపారు. బుధవారం రాయదుర్గంలో పర్యటించిన ఆమె.. తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రెండు నియోజకవర్గాల్లో 557 పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సౌకర్యాలపై దృష్టి సారించామన్నారు. అబ్జర్వర్లు, సూక్ష్మపరిశీలకులతో ఇప్పటికే నివేదికలు తెప్పించామన్నారు. ఆర్‌ఓల పర్యవేక్షణలో పీఎస్ నెంబర్లు కూడా పూర్తి చేయించామన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ చేపట్టేలా కసరత్తు పూర్తిచేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిట్టిబాబు, డీటీ సురేష్, జూనియర్ సహాయకులు రాజు, వీఆర్వో ఉమేష్ పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదలపై శ్రద్ధ వహించాలి

పట్టణంలోని భంభంస్వామి లేఔట్ వద్ద ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను ఆర్డీఓ రాణిసుష్మిత సందర్శించారు. పిల్లల యాక్టివ్, వారికి అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లల ఎదుగుదల, వ్యాయామంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ చిట్టిబాబు, వీఆర్వో ఉమేష్ ఉన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు


కూడేరు: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని తహసీల్దార్ రత్నరాధిక సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వాహణపై మండలంలోని సెక్టోరియల్, మోడల్ కోడ్ ఆఫ్ కన్‌డెక్ట్ (ఎంసీసీ), బూత్‌లెవల్ ఆఫీసర్లతో సమీక్షించారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్స్, తాగునీరు, వెలుతురు, గాలి, ర్యాంప్ సదుపాయాలు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎవరికైనా సందేహాలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా, ఏఓ విజయ కుమార్, ఎంఈఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్లకు పురస్కారాలు



ఉరవకొండ డిపో: అవార్డు స్వీకరిస్తున్న నారాయణ, శివప్రసాద్

రాయదుర్గం డిపో: వి.శేఖర్ , డి.జి.నాయక్, పి.రామాంజి



కళ్యాణదుర్గం డిపో: జి. వెంకటేష్, టి.వి. రమణ, ఆర్. కృష్ణ

అనంతపురం క్రైం: మూడు దశాబ్దాలకు పైగా డ్రైవింగ్ వృత్తిలో రాణిస్తూ ఎలాంటి ప్రమాదాలకు కారకులు కాని పలువురు ఆర్టీసీ డ్రైవర్లు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. అనంతపురంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో వీరికి అవార్డులను జిల్లా అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కరరెడ్డి, ఆర్టీఓ సురేష్‌నాయుడు, జిల్లా ప్రజారవాణా ధికారి సుమంత్.ఆర్.ఆదోని తదితరులు అందజేశారు.